# ప్రచార మాధ్యమ విభాగము

EMPTY PAGE

# ప్రచార మాధ్యమ విభాగము

ప్రచార సాధనాల ఉత్పత్తి శాఖ వివిధ శాస్త్రీయ, సాంకేతిక పరిజ్ఞానమును ప్రచారములు, ఫిల్మ్ షోలు, హోర్డింగ్స్, బానర్లు, ఎగ్జిబిషన్‌లు, వీడియోగ్రఫి ద్వారా ప్రచారము చేయుటయే ముఖ్య ఉద్దేశము.

ఎక్కువ జనాభాకు సమాచారము అందించుటకు రైతులలో చాలా వరకు సేవలందించుటకు రేడియో, టివీ, పత్రికలు ఉపయోగపడుచున్నవి. ప్రతి సం॥ము స్వాతంత్రదినోత్సవము, రిపబ్లిక్ డే మహోత్సవములలో వ్యవసాయశాఖ కార్యక్రమములను ప్రచారం చేయుటకు రెండు శకటములు ఏర్పాటు చేయటం కూడా జరుగుతుంది.

## 1. ప్రకటనలు & ప్రచారము :

ప్రకటనలు& ప్రచారసాధనాల విభాగం ఇటీవల శాస్త్రీయ సాంకేతిక పరిజ్ఞానము యొక్క వేర్వేరు అంశాలను ప్రకటనలు& ప్రచారాల ద్వారా రైతులకు అందించుచున్నది. పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా శీఘ్ర ప్రచార సాధనాలు, టివీల ద్వారా ప్రచారము చేయుచున్నది.

## 2. 2017-18 సం॥లలో పాడిపంటలు, వ్యవసాయానికి సంబంధించిన పుస్తకాలను అచ్చువేయుట:

వ్యవసాయ ఉత్పాదకతలను లాభాలను పెంచుటకు రైతుల పొలం పనులకు సంబంధించిన సాంకేతిక సమాచారమును పుస్తకముల ద్వారా, కరపత్రాల ద్వారా ప్రచారము చేయుట చాలా ముఖ్యము. వ్యవసాయశాఖ ముఖ్యముగా సమగ్ర నిర్వహణ పద్ధతులపై అనగా భూసారము, సాగుబడి ఖర్చును తగ్గించుట, ఉత్పాదకతను పెంచుట, రైతుల పెట్టుబడి కంటె ఆదాయము ఎక్కువగా వచ్చునట్లు చూచుట మొదలగు వాటిపై శ్రద్ధ వహించుచున్నది. సమగ్ర చీడ పీడల నివారణ, సమగ్ర పోషకాల నిర్వహణ, భూసార పరీక్ష, భూసారాన్ని ఎక్కువ చేయుట, పంటకోతల అనంతరము చేయవలసిన కార్యక్రమాలు మొ॥లగు అంశాలను రైతులకు పుస్తకాల ద్వారా, కరపత్రాల ద్వారా ప్రచారము చేయుటచే రైతులు పంట యొక్క నాణ్యతను పెంచుటలో, సాగుబడి ఖర్చును తగ్గించుటలో తగిన నిర్ణయాలను తీసుకోగలరు.

### పాడిపంటలు- మాస సంచిక :




పాడి పంటలు అను మాసపత్రిక తెలుగులో అచ్చువేసి వ్యవసాయశాఖ ప్రతి నెల రైతులకు అందించుచున్నది. ప్రతి నెల 29,689 కాపీలు అచ్చు వేయించి పంచుచున్నది. 48 పేజీలు గల ఆ సంచిక వివిధ రంగులలో అన్ని జిల్లాలకు సంబంధించి ఒక్కొక్క జిల్లాకు 6 పేజీల వంతున ముద్రించుచున్నది. సంచికలో వ్యవసాయమే కాక దానికి సంబంధించిన పశు పోషణ, ఉద్యాన వనములు, పట్టుపురుగుల పెంపకము, మత్స్యపరిశ్రమ, సహకార మార్కెటింగ్ శాఖలు, నీటి పారుదల, ఎపి ట్రాన్స్‌కో, ఎపి పాడిశ్రమ అభివృద్ధి కార్పోరేషన్, ఎపి విత్తనాభివృద్ధి కార్పోరేషన్, ఎపి అగ్రోస్ మొ॥లగు ఇతర శాఖలకు సంబంధించి విషయాలు కూడా ఈ సంచికలో పొందుపరచబడినవి. శాఖల వారిగా

వేర్వేరు ప్రణాళికలను గూర్చి ఆధునిక సాంకేతిక సమాచారమును, వాటి లక్ష్యాలు, ఉద్దేశాలు, సూచనలు, సబ్సీడీ పద్ధతి, సలహాలు మొ॥ అన్నియు రైతులకు తెలుపబడుచున్నవి.

### 2017-18 సం॥లో పుస్తకాలు ఇతర అచ్చువేసిన సమాచారము :

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానమును రైతులకు అందించుటలో పుస్తక ప్రచురణ ముఖ్యమైన సాధనము. కరపత్రాలు, గోడపత్రికలు, చిన్నచిన్న పుస్తకములు, వ్యవసాయ శాఖ, తత్సంబంధిత శాఖల క్షేత్ర అధికారుల నుండి వచ్చిన సమాచారము, వ్యవసాయ, ఉద్యానవన, పశుచికిత్స శాఖల నుండి వచ్చిన సమాచారము, విశ్వవిద్యాలయాలు, CRIDA, ఇక్రిసాట్, నూనె గింజల పరిశోధనా సంచాలకులు, వరి పరిశోధనా సంచాలకులు మొ॥లగు వాటి నుండి వచ్చిన సమాచారం, పొలం పిలుస్తోంది, ప్రాధమిక సంస్థలు, రైతు సాధికార సదస్సులు, చంద్రన్న రైతు క్షేత్రము, మొ॥లగు వాటి యొక్క కార్యక్రమాల వివరాలు, కరపత్రాలు అన్ని తెలుగులో అచ్చువేసి రైతులకు అందించబడుచున్నది.

### 3. వ్యవసాయ ప్రదర్శనల నిర్వహణ, స్వాతంత్ర్య దినోత్సవము, గణతంత్రదినోత్సవములకు సంబంధించిన శకటములు - ఇతర ఖర్చులు :

వ్యవసాయ శాఖలో ఇటీవల జరిగిన మార్పులు, పంటల అభివృద్ధి, సాగుబడిలో సాంకేతిక విజ్ఞానము, జిల్లా, మండల, గ్రామస్థాయిలో వ్యవసాయ ప్రదర్శనలు, రైతులకు ఎంతయో ఉపయోగపడుటయే కాక వారు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానమును ఉపయోగించుటకు కూడా ప్రదర్శనలు, ప్రచారసాధనాలు తోడ్పడుచున్నవి. ప్రతి నెల సాంకేతిక కార్యకర్తల సమావేశ ఖర్చులు, కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన మాస్ మీడియా సపోర్టు టు అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ అను ప్రణాళికలో భాగంగా సంవత్సరమునకు ఒకసారి జరుగు రాష్ట్ర స్థాయి కమిటీ ఖర్చులు అన్నియు 2017-18 సం॥లో చేర్చబడినవి.




### 4. వ్యవసాయ విస్తరణకు బహుళ ప్రచారము :

భారత ప్రభుత్వము (వ్యవసాయ మంత్రిత్వశాఖ) ప్రసారభారతి సహకారంతో వ్యవసాయ విస్తరణకై బహుళ ప్రచారము అను ప్రణాళికను రూపొందించినది.

ఈ ప్రణాళిక క్రింద ప్రస్తుతం అందుబాటులో ఉన్న దూరదర్శన్, ఆల్‌ఇండియా రేడియోలను ఉపయోగించుచు వ్యవసాయానికి సంబంధించిన సమాచారాన్ని గూర్చి వేర్వేరు కార్యక్రమాలు రూపొందించి రైతులకు అందించుటయే దీని లక్ష్యము.

ఆంధ్రప్రదేశ్ ఈ రాష్ట్రములో వ్యవసాయ కార్యక్రమాలు దూరదర్శన్, ఆల్ఇండియా రేడియో, ఎఫ్,యం (కిసాన్‌వాణి స్టేషన్లు) ల ద్వారా ప్రచారము చేయబడుచున్నది.

## దూరదర్శన్ :

**ఈ పథకము క్రింద విజయవాడ లోని దూరదర్శన్ ప్రాంతీయ కేంద్రమును మరియు విజయవాడ, రాజమండ్రిలోని న్యారో క్యాస్టింగ్ స్టేషన్లు ఈ క్రింది వ్యవసాయ కార్యక్రమాలను ప్రసారము చేయుచున్నది.**

రాజమండ్రి క్లస్టర్ నుండి న్యారో కాస్టింగ్ చేసిన కిసాన్ కార్యక్రమము విజయవాడ దూరదర్శన్ కేంద్రము సాటిలైట్ ద్వారా సోమవారం నుండి శుక్రవారము వరకు ఉదయం 6.30AM సమయమున ప్రసారము చేస్తారు.

| స్టేషన్ | కార్యక్రమము పేరు | ప్రసార సమయం | ప్రసారము చేయు రోజులు |
|---|---|---|---|
| దూరదర్శన్ ప్రాంతీయ కేంద్రము, సప్తగిరి, విజయవాడ. | పసిడి పంటలు | 5.30 PM to 6.00 PM | సోమ, బుధ మరియు శుక్ర వారములు |
| | | 5.30 PM to 6.25 PM Phone-in-Live Programme | మంగళ మరియు గురువారము |
| దూరదర్శన్ నారోకాస్టింగ్ స్టేషన్ నెల్లూరు, ఒంగోలు, కావలి, తిరుపతి. | కిసాన్ | 6.30 PM to 7.00 PM | సోమ వారము నుండి శుక్ర వారము వరకు |
| దూరదర్శన్ నారో కాస్టింగ్ స్టేషన్, రాజమండ్రి | కిసాన్ | 6.30 PM to 7.00 PM | సోమ వారము నుండి శుక్ర వారము వరకు |

## ఆల్ఇండియా రేడియో (కిసాన్‌వాణీ స్టేషన్) :

వ్యవసాయ కార్యక్రమాలు సాయంత్రం 7.15 నుండి 7.45 వరకు ప్రకాశం జిల్లాలో మార్కాపురం,అనంతపురం, కర్నూలు, చిత్తూరు జిల్లా తిరుపతిలో ఉన్న (4), ఆల్ఇండియా రేడియో, ఎఫ్ఎమ్ కిసాన్ వాణి స్టేషన్లు ప్రసారం చేయును. హైదరాబాదులోని ఆల్ఇండియా రేడియో ఈ కార్యక్రమాలను ఒక గంట సేపు ప్రసారము చేయును.

## పునః పరిశీలన మరియు ఆధారిత కార్యక్రమము :

భారత ప్రభుత్వం యొక్క G.O.R.T NO. 695 తేది 15-7-2005 మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము యొక్క G.O.R.T NO.1157 తేదీ 18-9-2008 ద్వారా ఇవ్వబడిన సూచనలను అనుసరించి ఈ పథకము పునఃపరిశీలన చేయబడుచున్నది. అవసరమైన సూచనలు దీనిని ఫలవంతము చేయుటకై రాష్ట్రస్థాయిలో ఏర్పాటు చేయబడిన రాష్ట్రస్థాయి కమిటీ (SLC) అవసరమైన సూచనలు ఇచ్చును. ఈ కమిటీకి రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి అధ్యక్షత వహించును. ఇతడు కృష్ణా, అనంతపురం, చిత్తూరు, ప్రకాశం, కర్నూలు జిల్లాలో ఏర్పాటు చేయబడిన జిల్లాస్థాయి కమిటీల ద్వారా చేయబడిన సూచనలను పరిగణలోకి తీసుకొనును. ఈ జిల్లా స్థాయి కమిటీల ద్వారా చేయబడిన సూచనలను పరిగణలోకి తీసుకొనును. ఈ జిల్లా స్థాయి కమిటీలు కలెక్టర్ల అధ్యక్షతన సంవత్సరానికి ఒకసారి సమావేశము జరిపి ఈ పథకాన్ని పునఃపరిశీలించును.

## సాంకేతిక ఆధారము :

వ్యవసాయశాఖ, అనుబంధ శాఖలు, ఆల్ఇండియా రేడియో, దూరదర్శన్‌లకు చెందిన అధికారుల , శాస్త్రజ్ఞులు గల 24 మంది సభ్యులు గల సాంకేతిక కార్యాచరణ బృందము ప్రతి నెలా 4వ తేదీన వ్యవసాయ శాఖ ప్రచార మధ్యమ విభాగ ఆధ్వర్యంలో సమావేశము అగును. వీరు వేర్వేరు అంశాలను చర్చించి దూరదర్శన్ కేంద్రమునకు 4 AIR కిసాన్‌వాణి క్షేత్రములకు పంపవలసిన వ్యవసాయ క్యాలెండర్‌ను ఒక నెల ముందుగానే పంపెదరు.

రాష్ట్రస్థాయి కమిటీలే కాక, వ్యవసాయశాఖ తత్సంబంధిత ఇతర శాఖల అధికారులు, శాస్త్రజ్ఞులు కల సాంకేతిక కమిటీ కూడా ఈ క్యాలెండర్‌ను సిద్ధంచేసి ఇందులో గల వివిధ కార్యక్రమాలను ప్రసారం చేయుటకై దూరదర్శన్ మరియు AIR (కిసాన్‌వాణి) FM స్టేషన్లుకు పంపుటకై సిద్ధపరచెదరు.

## సమాచార హక్కు చట్టము- 2005 :

ప్రభుత్వ శాఖల అధికారంలో గల సమాచారమును ప్రజలకు అందించుటకు పారదర్శకత, బాధ్యతను ప్రోత్సహించుటకు 2005లో సమాచార హక్కు చట్టము చేయబడినది.

## వ్యవసాయశాఖలో 2005 సమాచార హక్కును అమలుచేయుట :

ప్రస్తుతము వ్యవసాయశాఖ సంచాలకులు CPDA కార్యాలయము కొరకై అప్పీలు అధికారి. ఈ కార్యాలయము యొక్క అదనపు సంచాలకులు మరియు JDA (Admin) వారు విషయాలను అనుసరించి పబ్లిక్ ఇన్‌ఫర్మేషన్ ఆఫీసర్లు (P.I.O.S) గా నియమింపబడినారు. ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించి సంబంధిత అధికారులకు పంపించుటకు ప్రచార మాధ్యమ విభాగం డిప్యూటీ డైరెక్టరు ఒక నోడల్ అధికారిగా నియమింపబడినాడు. ఇతడు ఈ చట్టము క్రింద P.I.Oల నుండి అందిన సమాచారమును సంచాలకునికి పంపించును.

వ్యవసాయశాఖ జిల్లా సహాయ నిర్దేశకులు, వారి జిల్లాలలో అప్పీలు అధికారులుగా ఉందురు. అచ్చటి పబ్లిక్ ఇన్‌ఫర్మేషన్ అధికారులు మరియు అసిస్టెంట్ P.I.O రైతుల శిక్షణా కేంద్రాలు పరిశోధనాలయములతో సహా సబ్‌డివిజన్ స్థాయిలో గల సమాచారాన్ని సేకరించి ఈ P.I.O లకు పంపెదరు.

ఈ RTI చట్టము యొక్క సవరణలు ప్రభుత్వము నుండి వచ్చిన వెంటనే వాటిని జిల్లాలకు, సంచాలకుని కార్యాలయములో గల P.I.O లకు అందించబడును.

RTI చట్టము అమలుకు సంబంధించిన త్రైమాసిక నివేదికను P.I.O లనుండి AA లనుండి గ్రహించి దాన్ని క్రోడీకరించిన నివేదిక ప్రభుత్వమునకు పంపబడుచున్నది.

వ్యవసాయశాఖలో మొత్తం పబ్లిక్ ఇన్‌ఫర్మేషన్ అధికారుల సంఖ్య - 253 మంది

వ్యవసాయశాఖలో మొత్తం అప్పిలేటు అధికారుల సంఖ్య - 15

**వ్యవసాయశాఖకు సంబంధించిన CMP ధరఖాస్తులు**

ఈ సెక్షన్‌లో నిల్వ ఉన్న ధరఖాస్తుల పట్టికపై తగిన చర్యలు తీసుకొనుటకై దానికి సంబంధించిన ఇతర సెక్షన్‌లకు పంపబడును. వారు వాటి విషయమును తగిన సమాచారములను నేరుగా ధరఖాస్తుదారునికి పంపి వారి నుండి రసీదులు తీసుకొని ప్రభుత్వానికి పంపెదరు.

## మీకోసం వెబ్‌సైట్ :

వ్యవసాయశాఖ లాగిన్‌లో వున్నటువంటి జన్మభూమి / సాధారణ / సి.యమ్. / సోమవారం అర్జీలు సంబంధిత అధికారులకు పంపుతూ వాటిమీద తీసుకున్న చర్యలను లాగిన్‌లో పొందుపరచడం జరుగుతుంది. అంతేకాకుండా రాష్ట్రంలో 13 జిల్లాల వారికి, వారి సంబంధిత లాగిన్‌లలో వున్నటువంటి అర్జీలు పరిష్కరించడానికి తగు సూచనలు ఇస్తున్నాము.

## 2017-18 సం॥నకు అవసరమయ్యే బడ్జెట్ వివరములు

(రూ.లక్షలలో)

| క్రమ సంఖ్య | అంశముల వివరములు | అకౌంట్ హెడ్ | అవసరమగు మొత్తము |
|---|---|---|---|
| 1 | ప్రకటనలు : (పత్రికలు, ఎలక్ట్రానిక్ మాధ్యమాలు), శకటాలు, టెలికాస్ట్ చేయవలసిన అంశాలు, | 260 ప్రకటనలు అమ్మకాలు మరియు ప్రచార ఖర్చులు | 50.00 |
| 2 | పాడిపంటలు మాసపత్రిక అచ్చు వేయుటకు, పంపిణీ చేయుటకు ( ప్రతినెలా 29,689 కాపీలు) ప్రతినెల 2.85 లక్షల ప్రకారం 12 నెలలకు (అనగా 2.85×12 = 34 లేక 35) | 160-Publications | 76.500 |
| 3 | ప్రదర్శనల నిర్వహణ, రాష్ట్రస్థాయి కమిటీ మీటింగులకు వచ్చు రైతు ప్రతినిధులకు టిఎ, డిఎ, ప్రతినెలా సమావేశాలకొచ్చు సాంకేతిక కార్యాచరణ బృందాలు, వ్యవసాయ విస్తరణకై ప్రచార ఆధార పథకము క్రింద త్రైమాసిక సమావేశాలకు వచ్చు రాష్ట్రస్థాయి కమిటీలకు, వ్యవసాయ విస్తరణ, ఇతర ఖర్చులు | 500/ 503 O.E | 11.167 |
| | మొత్తము : | | 137.667 |

EMPTY PAGE